## క్లుప్తంగా

### ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయం



**గుడివాడరూరల్:** ఏసుక్రీస్తు మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. గుడివాడ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో బుధవారం సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫాదర్ ఆర్‌ఎస్ పాల్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్‌ను కట్ చేసి ఉద్యోగులకు అందజేశారు. డీఈఈ మాట్లాడుతూ సెమీక్రిస్మస్ లాంటి వేడుకలను నిర్వహించడం పట్ల ఉద్యోగులలో ఐక్యత భావం పెంపొందుతుందన్నారు. పాదర్ పాల్ మాట్లాడుతూ అన్ని వర్గాలు ఏసుప్రభు దీవెనలతో సుఖసంతోషాలతోజీవించాలనిఆకాంక్షించా రు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, డివిజన్‌లోని ఏఈలు, అసిస్టెంట్‌లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, సైట్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

### దేవదాయ భూమి స్వాధీనం



**గుడ్లవల్లేరు:** మండలంలోని పెసరమిల్లిలో దేవదాయ భూ ఆక్రమణ చేసిన రైతుపై ఆశాఖ అధికారులు బుధవారం చర్యలు తీసుకున్నారు. తోట్లవల్లూరు భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి దేవస్థానానికి చెందిన 2.06 ఎకరాల సాగు భూమిని 30 ఏళ్లుగా అల్లూరి నాగేశ్వరరావు ఆక్రమించి సాగు చేసుకుంటున్నారని, ఆ దేవస్థాన ఈఓ హరి దుర్గా నాగేశ్వరరావు చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ భూమిని ఆక్రమించిన రైతు నుంచి వెనక్కి తీసుకున్నట్లు తెలిపారు.

### విద్యుత్ వాడకం తగ్గిద్దాం



**గుడివాడ టౌన్:** విద్యుత్ వాడకాన్ని తగ్గించి విద్యుత్‌ను ఆదా చేద్దామని ఎలక్ట్రికల్ డీఈ టీ రామకృష్ణ అన్నారు. జాతీయ ఇంధన వారోత్సవాల ముగింపును పురస్కరించుకుని ఏపీ సీపీడీసీఎల్ ఆపరేషన్స్ గుడివాడ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎల్‌ఈడీ బల్బులు వినియోగించడం, 3 లేదా అంతకన్నా తక్కువ స్టార్‌లు ఉన్న గృహోపకరణాలను వాడటం, ఏసీలు టెంపరేచర్ 24 ఉండేలా వాడటం వలన విద్యుత్ ఆదా చెయ్యవచ్చునన్నారు. ఏడీఈ జి. వెంకటేశ్వర్లు, ఏఈలు పి.భానుప్రకాష్, కె.ఉష, జి.మాధురి, పి. రవికుమార్, బి.శ్రీనివాసరావు, కుమార్, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకుడు గొరిపర్తి వెంకటేశ్వరరావు, లైన్ ఇన్‌స్పెక్టర్‌లు, లైన్‌మ్యాన్‌లు, జేఎల్‌ఎమ్ గ్రేడ్–2 ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

### రైతుల సేవలో..

**గుడివాడ టౌన్(నందివాడ):** సహకార బ్యాంకులు రైతులను ప్రోత్సహించడంతో పాటు డిజిటల్ సేవలు కూడా అందిస్తున్నాయని పుట్టగుంట సహకార బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం నందివాడ మండలం పుట్టగుంటలో డిజిటల్ బ్యాంకింగ్ పై కళాజాతా ద్వారా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కళాజాతా సభ్యులు వై. వీరయ్య, రవితేజ, బ్యాంక్ సూపర్‌వైజర్ సత్య శ్రీనివాసరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# పేదల వైద్యానికి సీఎం పెద్ద సాయం

- ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ
- ఆటపాకలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ హెల్త్ కార్డుల పంపిణీ

**కైకలూరు:** పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ఆటపాక గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ హెల్త్ కార్డులను బుధవారం పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచి ప్రతి పేదవానికి కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందిస్తున్న ఘనత సీఎంకు దక్కుతోందన్నారు.ఎమ్మెల్సీజయమంగళవెంకటరమణ మాట్లాడుతూ ఆరోగ్య సమస్య ఎదురైతే డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ యాప్, 104, 108, విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా ఉచిత వైద్యాన్ని పొందుతున్నారన్నారు.

**పట్టాల పంపిణీ..**

అనంతరం జీవో 463 ద్వారా ఆటపాకలోని 14 మందికి భూమి మీద శాశ్వత హక్కుని కల్పిస్తూ పట్టాలను నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ తలారి మణి, మహమ్మద్ జహీర్, తమ్మిశెట్టి లక్ష్మి, పట్టపు బాలమ్మ, చెరుకువాడ బలరామరాజు, భట్రాజు శివాజీ, షేక్ రఫీ, బావిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా ఎస్సీ, ఎస్టీ సెల్ విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యులు కూనవరపు సతీష్, బందా నారాయణ, కన్నా రమేష్, ఎంపీడీవో వీవీ ఉమామహేశ్వరరావు, వైద్యులు శంకర్, అన్నపూర్ణ, కిరణ్, ఆశా వర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.



ఆటపాకలో ఆరోగ్యశ్రీ స్మార్ట్ హెల్త్ కార్డును అందజేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

**హెల్త్ క్లినిక్ ప్రారంభం**

**కైకలూరు:** పెంచికలమర్రు గ్రామంలో రూ.20.80 లక్షల నిధులతో డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ఎమ్మెల్యే డీఎన్నార్ బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ గ్రామంలో ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**కేడీసీసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి**



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న కేడీసీసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి

**కూచిపూడి(మొవ్వ):** రైతుల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం, రైతు పక్షపాత ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అని కేడీసీసీ బ్యాంక్ కృష్ణా జిల్లా చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి పేర్కొన్నారు. రూ.19.25 లక్షల వ్యయంతో మొవ్వ మండలం కూచిపూడిలో నూతనంగా నిర్మించిన కూచిపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ కైలా శ్రీవల్లి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాతినేని పద్మావతి మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంకు జాతీయ బ్యాంకులు కల్పిస్తున్న అన్ని వసతులను కేడీసీసీ బ్యాంక్ రైతులకు అందిస్తుందన్నారు. బంగారు రుణాలు, విదేశీ విద్య, వెహికల్ లోన్, హౌస్ లోన్, రైతు మిత్ర రుణాలు, కర్షక మిత్ర రుణాలు, మైక్రో ఏటీఎం, లాకర్ సౌకర్యం లాంటి తదితర సౌకర్యాలను జాతీయ బ్యాంకులకు, ప్రైవేటు బ్యాంకులకు ధీటుగా అందిస్తుందన్నారు. రైతులకు పంట నష్టం వాటిల్లితే అదే పంట కాలంలో నష్టాన్ని రైతులకు అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అన్నారు. సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందించటమే కాకుండా ధాన్యం కొనుగోలు, నగదు జమచేయటంలో ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాల్సిన అవస్యకత ఎంతైనా ఉందన్నారు. ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంకు రైతులకు అండదండగా ఉంటుందని కూచిపూడి పీఏసీఎస్ పరిధిలోని భట్లపెనుమర్రు, కూచిపూడి, పెదపూడి, యద్దనపూడి, బార్లపూడి గ్రామాల రైతులు కేడీసీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ కైలా శ్రీవల్లి, పార్టీ మండలాధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, సర్పంచ్‌లు అన్నమణి, నాగనబోయిన సునీల్, తాతా రజిని, వాకా బాలకృష్ణ, ఐదు గ్రామాల రైతులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మానసిక స్థైర్యానికి చెస్ దోహదం



క్రీడలు ప్రారంభిస్తున్న డీఎస్పీ శ్రీకాంత్

**గుడివాడ టౌన్:** చదరంగం మనోవికాసాన్ని, మానసిక స్థైర్యాన్ని పెంచుతుందని డీఎస్పీ పి.శ్రీకాంత్ అన్నారు. స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో కృష్ణా యూనివర్సిటీ ఇంటర్ కాలేజియేట్ మహిళలు, పురుషుల చెస్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. ప్రత్యేకించి చెస్ క్రీడ మనిషిలో ఉత్తేజాన్ని పెంపొందిస్తుందని పోటీతత్వాన్ని మరింత బలపరుస్తుందన్నారు. అనంతరం జరిగిన యోగా ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శన చేసిన కె.చందుకు డీఎస్పీ రూ.5 వేలు నగదు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు, ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్, పీడీ. వీర్ల గోపి, గ్రంథాలయ అధికారిణి బీఎస్ఎస్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

### రూ.91లక్షలతో తాగునీటి సౌకర్యం



**గుడ్లవల్లేరు:** ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీడీఓ డి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం పెంజెండ్రలో జల్‌జీవన మిషన్ కింద రూ.91లక్షలతో కుళాయిల నిర్మాణం నూతన మంచినీటి పైపులైన్ల ఏర్పాటుకు భూమిపూజ చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల స్థాయి బూత్ కమిటీల బలుసు జితేంద్ర, సర్పంచి రేమల్లి తాతబ్బాయ్, ఎంపీటీసీ పోలుకొండ వైదేహి, ఏఈ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

### కార్నియాల సేకరణ

**గుడివాడ టౌన్:** కొనకళ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్నియా (ఐబాల్స్) సేకరించినట్లు ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ల సీతయ్య బుధవారం తెలిపారు. స్థానిక 11వ వార్డుకు చెందిన సింహాద్రి దుర్గా భవాని అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యుల అనుమతి మేరకు నేత్రాలు సేకరించినట్లు ఆయన తెలిపారు. సేకరించిన కార్నియాను విజయవాడ ఎల్‌బీ ప్రసాదు కంటి ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

### నేడు ట్యాబ్‌ల పంపిణీ

**పామర్రు:** స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో జిల్లా స్థాయిలో ఉన్న జెడ్పిహైస్కూళ్లలోని 8వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటలకు బైజ్యూస్ ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని పామర్రు శాసన సభ్యుల కార్యాలయ బాధ్యులు బుధవారం తెలిపారు. తొలుత స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం స్థానిక హైస్కూల్‌లో జరిగే జిల్లా స్థాయి కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు.

### పంట నష్టం నమోదు వివరాల పరిశీలన



**పమిడిముక్కల:** మండలంలో మిచాంగ్ తుపాను వల్ల జరిగిన పంట నష్టం వివరాలు నమోదు చేసినట్లు గన్నవరం వ్యవసాయ సహాయకులు ఎం. సునీల్ తెలిపారు. పమిడిముక్కల ఆర్బీకేల్లో ప్రదర్శించిన రైతుల జాబితాను బుధవారం ఏడీఏ పరిశీలించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ పంట నష్టం నమోదైన రైతుల వివరాలు సోషల్ ఆడిట్ కొరకు రైతు భరోసా కేంద్రాల్లో ఉంచామన్నారు. సవరణల కొరకు వీఏఏలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి గణేష్ రెడ్డి, వీఏఏ సుజిని, రైతులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు ఆచరణీయం



మండవల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్, పక్కన ఎమ్మెల్సీ జయమంగళ



పాస్టర్లకు క్రిస్మస్ కానుకలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ విజయభారతి, పార్టీ నాయకులు

**మండవల్లి:** క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. మండవల్లి ఆర్సీఎం చర్చి వద్ద మంగళవారం రాత్రి జరిగిన ఐక్య క్రిస్మస్ వేడుకలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము), వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, సర్పంచ్ మెండ ఝాన్సీ, పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మనబోయిన గోకర్ణయాదవ్, ఉనికిలి, కానుకొల్లు సర్పంచ్‌లు ఇమ్మడి అమ్మన్న, నాగదాసి థామస్, మెండ సురేష్, దైవజనులు, అంబేడ్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

**క్రిస్మస్ కానుకల పంపిణీ**

**పామర్రు:** మండల పరిధిలోని ప్రభు సేవకులైన పాస్టర్లకు స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సౌజన్యంతో క్రిస్మస్ కానుకలను బుధవారం అందజేశారు. నియోజకవర్గ కేంద్రమైన పామర్రు మండల పరిధి కురుమద్దాలిలో గ్రామ సర్పంచ్ గోట్రు విజయభారతి, వార్డు మెంబర్లు అందరూ కలిసి గ్రామంలోని పాస్టర్లుకు ఎమ్మెల్యే అందజేసిన నూతన వస్త్రాలను, స్వీట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కొలుసు ఆదిలక్ష్మి, ఉప సర్పంచ్ కొణతం శ్రీనివాసరావు, పార్టీ నాయకులు నూతక్కి శివరామకృష్ణ ( బుజ్జి), సుబ్బారావు, కొలుసు రమేష్ పాస్టర్లకు నూతన వస్త్రాలను స్వీట్లను పంపిణీ చేశారు. జమీగొల్వేపల్లి గ్రామంలో పాస్టరుకు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కానుకలను అందజేశారు. సర్పంచ్ శాంతకుమారి, పార్టీనాయకులు వల్లభనేని బుల్లిబాబు, కొల్లి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నతోనే పేదరిక నిర్మూలన



ఎస్‌ఆర్‌పీ అగ్రహారంలో వైఎస్‌ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు



గుడివాడ 18వ వార్డులో జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

**కలిదిండి:** సీఎం జగనన్నతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఎస్‌ఆర్‌పీ అగ్రహారం సచివాలయం పరిధిలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ బోర్డులను ఆవిష్కరించారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, కలిదిండి సర్పంచ్ మసిముక్కుల మారుతీ ప్రసన్న, గోపాలపురం సర్పంచ్ అనపర్తి వడ్డీకాసులు, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, పాము రవికుమార్, మసిముక్కుల వెంకటేశ్వరరావు, పెరుమల మల్లయ్య స్వామి, దొండాకుల పండు, ముద్దం గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ టౌన్:** స్థానిక 18వ వార్డులో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి' కార్యక్రమం బుధవారం జరిగింది. గత నాలున్నర సంవత్సరాల ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు చేసిన సంక్షేమ కార్యక్రమాల వివరాలు వక్తలు వివరించారు. వార్డుకు చెందిన 2,415 మంది లబ్ధిదారులకు రూ.8 కోట్ల 4 లక్షల 23 వేల 443 వంతున పంపిణీ చేశారు. 1,189 మంది లబ్ధిదారులకు రూ.4 కోట్ల 86 లక్షల 16 వేల 113, మొత్తం రూ.12 కోట్ల 90 లక్షల 39 వేల 558 లబ్ధి చేకూర్చారన్నారు. వార్డులో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు అల్లం సూర్యప్రభ, మాదాసు వెంకట లక్ష్మీకుమారి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నీలాకాంత్, వార్డు ఇన్‌చార్జ్ అల్లం రామ్మోహన్, సచివాలయ ఇన్‌చార్జ్ కృష్ణమోహన్, చుండూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఐనంపూడిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న గణేష్

**పమిడిముక్కల:** మండలంలోని ఐనంపూడి గ్రామంలో బుధవారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే', పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో డీబీటీ కింద రూ.15.06 కోట్లు, నాన్ డీబీటీ కింద రూ.4.19 కోట్లు కలిపి మొత్తం రూ.19.25 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టినట్లు వివరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, వైస్ ఎంపీపీలు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావు, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కినేని సతీష్, పార్టీ నాయకులు యేనుగ మస్తాన్‌రావు, కొల్లి ప్రసాద్, రాజేంద్ర, తిరుమలశెట్టి బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# 22 లోగా అభ్యంతరాలు ఉంటే చెప్పండి



పామర్రు ఆర్బీకే వద్ద ఏర్పాటు చేసిన జాబితాను పరిశీలిస్తున్న రైతులు

**పామర్రు:** మిచాంగ్ తుపాను కారణంగా పంట నష్ట పోయిన రైతుల వివరాలను సామాజిక తనిఖీ కోసం రైతు భరోసా కేంద్రాల వద్ద ఏర్పాటు చేశామని పామర్రు ఎంఏవో నాగశివరాణి అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులోని సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జాబితాను ప్రదర్శించారు. ఆమె మాట్లాడుతూ మండలంలో 17 రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ జాబితాలను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 22వ తేదీ వరకు ఈ జాబితా ఆర్‌బీకేల వద్ద ఉంటుందని తెలిపారు. జాబితాలో పేర్లు లేని రైతులు వీఏఏలను సంప్రదించాలని సూచించారు. ఈనెల 22వ తేదీ లోపు పేర్లను నమోదు చేయించు కోవాలని అన్నారు. మండల ఆర్బీకే అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

**నష్టపోయిన రైతుల జాబితాల ప్రదర్శన**

**ముదినేపల్లి రూరల్:** మండలంలో పంటలు నష్టపోయిన రైతుల వివరాలను స్థానిక రైతుభరోసా కేంద్రాల వద్ద సామాజిక తనిఖీ నిమిత్తం అందుబాటులో ఉంచినట్లు తహసీల్దార్ కే శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి బి. వేణుమాధవ్ బుధవారం తెలిపారు. మండలంలోని 24 గ్రామాల్లో 5,686 ఎకరాల్లో 3851 మంది రైతులకు పంటనష్టం జరిగినట్లు తెలిపారు. దీనిపై అభ్యంతరాలుంటే ఈ నెల 22వ తేదీ లోపు తెలియజేయాలని కోరారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ



విజేతలతో ప్రిన్సిపాల్ రాజశేఖర్

**గుడ్లవల్లేరు:** స్థానిక ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ విద్యార్థులు ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి ప్రాంతీయ బాలుర ఆటల పోటీల్లో ప్రతిభను చాటి వ్యక్తిగత ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను సాధించారు. ఈ విషయాన్ని బుధవారం ఆ కాలేజీ ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ తెలిపారు. ఈ నెల 18 నుంచి 19వ తేదీ వరకు విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రాంతీయ బాలుర ఆటల పోటీలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. విజేతలను కాలేజీ చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి సత్యనారాయణ, సహ కార్యదర్శి రామకృష్ణ, మెంటార్, ఎస్.ఎస్.ఎస్.వి.రామాంజనేయులు, అధ్యాపకులు అభినందించారు.

# కృష్ణాలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం



మండవల్లి కృష్ణాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

**మండవల్లి:** మండవల్లిలో శ్రీ కృష్ణ మందిరం పునర్నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మనబోయిన గోకర్ణయాదవ్, పెద్దిరెడ్డి సుబ్రహ్మణ్యం, చెన్ను అశోక్‌కుమార్, పి.తిరుపతయ్య, వి.ముసలయ్య, వెంకటేశ్వరరావు, రాము, రాజేష్, వీరాంజనేయులు, బి.రాజేష్, సామీయాదవ్, సీహెచ్ శ్రీను, వెంకన్న, నాగరాజు, పండు, వంశీ, పార్వతిరావు, ఎ.గంగారావు తదితరులు పాల్గొన్నారు.



### వైభవంగా కల్యాణ రథయాత్ర



**ముదినేపల్లి రూరల్:** షష్ఠి ఉత్సవాల్లో భాగంగా సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామికల్యాణ రథయాత్ర బుధవారం రాత్రి వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటీ వీరభద్రశర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య కొబ్బరికాయలు కొట్టి రథయాత్రను ప్రారంభించారు. ఎస్సై వెంకటకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**స్పందన ఫిర్యాదుపై డీపీవో విచారణ**

**కైకలూరు:** వ్యక్తిగత కుళాయిల మంజూరుపై ఆలపాడు గ్రామానికి చెందిన బండి శ్రీనివాసరావు స్పందనలో ఇచ్చిన ఫిర్యాదుపై ఏలూరు జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ పంచాయతీ కార్యాలయంలో బుధవారం విచారణ చేశారు. అన్ని రికార్డులను పరిశీలించారు. స్థానిక సిబ్బంది తుది నివేదిక అందించాలని సూచించారు.

### కౌశల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**గుడివాడ టౌన్:** కౌశల్–2023 సైన్స్ ప్రతిభ అన్వేషణ పోటీల్లో భాగంగా బుధవారం విజయవాడలో జరిగిన జిల్లా స్థాయి ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో గుడివాడ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో 36 పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనగా స్థానిక ఏజీకే మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన సురేంద్ర, యస్మిత, నరేంద్ర ప్రథమ స్థానం, ఆంధ్ర నలందా మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన మణికంఠ, తేజస్విని, సుదర్శన్ తేజ ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 30వ తేదీ జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు. ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను ఏజీకే హైస్కూల్, నలంద హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పీఎల్ నర్సమాంబ, పి.లక్ష్మీస్రవంతి, ఉపాధ్యాయులు అభినందించారు.

### 'వెలి' ఒక సాంఘిక దురాచారం

**కైకలూరు:** వెలి సాంఘిక దురాచారమని, ఇటువంటి ఘటనలపై సామాజిక మాధ్యమాలలో రావడం దురదృష్టకరమని డీపీవో తూతిక శ్రీనివాస విశ్వనాథ్ చెప్పారు. శృంగవరప్పాడులో ఒక కుటుంబాన్ని వెలి వేశారని వచ్చిన ఫిర్యాదుపై ఆయన గ్రామ కమ్యూనిటీ భవనం వద్ద 'అలైబలై' ఏర్పాటు చేసి అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి కుల పెద్దలతో అలైబలై చేయించి ఆత్మీయతను చాటారు. తహసీల్దార్ బి.మురళీకృష్ణ, ఎంపీడీఓ వీవీ ఉమామహేశ్వరావు, రూరల్ ఎస్సై జ్యోతి బసు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రవిప్రకాష్, నాగమణి, సర్పంచ్ ఘంటసాల భాగ్యలక్ష్మి, ఘంటసాల రామారావు, బలే తిరుపతిరావు, సిరివేరి గంగరాజు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.